ప్రజాశక్తి

శనివారం మే 11 2024 8 పేజీలు

శ్రీకాకుళం

యువత ఓటింగ్‌లో పాల్గొనాలి

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

(3లో)

అభ్యర్థనకు ఆఖరి రోజు

- నేటితో ప్రచారం సమాప్తం
- పతాక స్థాయికి చేరిన సమరం
- చివరి రోజు బైక్ ర్యాలీలతో విస్తృత ప్రచారానికి ఏర్పాట్లు

సార్వత్రిక ఎన్నికల సమరం తుది దశకు చేరింది. విమర్శలు, ప్రతి విమర్శలకు తోడు పార్టీల మేనిఫెస్టోలు, పథకాలపై చేసిన విస్తృత ప్రచారం శనివారంతో ముగియనుంది. మిగిలిన కొద్ది సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎన్నికల అధికారులు పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గాలకు ఇవిఎంల కేటాయింపు పూర్తి కాగా, ఈనెల తొమ్మిదో తేదీన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగిసింది. అదేవిధంగా 85 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులకు హోం ఓటింగూ పూర్తయింది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 18న నోటిఫికేషన్ వెలువరించి, ఆ రోజు నుంచే నామినేషన్లను స్వీకరించారు. నామినేషన్లను ఏప్రిల్ 25వ తేదీ వరకు స్వీకరించారు. 26న నామినేషన్లను పరిశీలించారు. 29న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత బరిలో ఉన్న అభ్యర్థులను ప్రకటించి వారికి గుర్తులు కేటాయించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన మరుసటి రోజు నుంచే ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూల్‌కు, పోలింగ్‌కు చాలా రోజుల సమయం ఉండడంతో, తొలుత నిదానంగా ప్రచారం ప్రారంభించి క్రమేణా ఉధృతం చేశారు. ఎన్నికల సంఘం విధించిన ప్రచార గడువు ఈనెల 10వ తేదీ సాయంత్రం ఐదు గంటలతో ముగుస్తుంది. దీంతో శుక్రవారం అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. శ్రీకాకుళం నగరంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పేడాడ పరమేశ్వరరావు, శ్రీకాకుళం అసెంబ్లీ అభ్యర్థి అంబటి కృష్ణారావును గెలిపించాలని కోరుతూ ఇండియా వేదిక నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శనివారం సైతం నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు.

ఎన్నికలకు విస్తృత ఏర్పాట్లు

అభ్యర్థులు (మిగతా...2లో)

బైక్ ర్యాలీలో పాల్గొన్న పరమేశ్వరరావు, వామపక్షాల నాయకులు

'ఇండియా' ఫోరం అభ్యర్థులను గెలిపించాలి

శ్రీకాకుళంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన... తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపిని ఓడించి, ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలని డిసిసి అధ్యక్షులు, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేడాడ పరమేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పేడాడ పరమేశ్వరరావు, శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి కృష్ణారావును గెలిపించాలని కోరుతూ నగరంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇందిరా విజ్ఞాన్ భవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రామలక్ష్మణ కూడలి, పెద్దపాడు, కొత్తరోడ్డు మీదుగా డేఅండ్‌నైట్ వరకు సాగింది. అక్కడ్నుంచి పిఎన్ కాలనీ మీదుగా డేఅండ్‌నైట్, సూర్యమహల్, ఏడురోడ్ల కూడలి, కళింగరోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో టిడిపి, జనసేన జత కట్టడం ఎవరిని మోసం చేయడానికని ప్రశ్నించారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, ఫెడరల్ వ్యవస్థను పథకం ప్రకారం బిజెపి ధ్వంసం చేస్తోందని, పౌర హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. బిఎస్ఎన్ఎల్, పోస్టల్, బ్యాంకులు, ఇన్సూరెన్స్, రోడ్లు, పోర్టు, విద్యుత్, ఆయిల్ సెక్టార్, రైల్వే తదితర ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు ధారాదత్తం చేసిందన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని రద్దు చేసి, గిరిజనుల భూములకు రక్షణ లేకుండా చేసిందని చెప్పారు. రాష్ట్రంలో గడచిన ఐదేళ్ల వైసిపి, అంతకుముందు టిడిపి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. జిల్లాలో వలసలను అరికట్టడంలో రెండు పార్టీలు విఫలమయ్యాయన్నారు. వంశధార నిర్వాసితుల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. వీటన్నింటిని (మిగతా...2లో)

స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సాధారణ ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ పిలుపునిచ్చారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన స్వీప్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పర్యావరణ సహిత ఓటర్ల అవగాహనా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ మహిళా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి, పలువురికి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అందరి చేతిలో ఆయుధం ఓటు అని, 18 ఏళ్లు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ పోలింగ్ రోజు ఓటు వేయాలన్నారు. 2019 ఎన్నికల కన్నా ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం మరింత బాగా పెరగాలని ఆకాంక్షించారు.

మహిళలు, వికలాంగులు ప్రతిఒక్కరూ ఓటు వేయాలన్నారు. మారుమూల గ్రామాల్లో, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం మరింత పెరగాలని చెప్పారు. ఓటర్లు ధైర్యంగా ఓటు వేసేందుకు ముందుకు రావాలని, ఇందుకోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే లక్ష్యంతో స్వీప్ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇండియన్ డెంటల్ (మిగతా...2లో)

సమర్థవంతంగా ఎన్నికల విధులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఎన్నికల విధులు సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, సెక్టోరియల్ అధికారులు తదితరులతో ఎన్నికల సన్నద్ధత, నిర్వహణపై కలెక్టరేట్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్ ఉండాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు మెయిన్ కంట్రోల్ రూమ్‌కు వెబ్ కాస్టింగ్ శనివారం ట్రయల్ వేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద సైనేజస్ ఏర్పాట్లు చేసే విధంగా సెక్టార్ అధికారులకు చెప్పాలన్నారు. సెక్టార్ వారీగా వాహనాలు కేటాయించి సైనేజస్ (మిగతా...2లో)

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

కంట్రోల్‌రూమ్ పరిశీలన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా పోలీసు పరిశీలకులు దిగంబర్ పి.ప్రదాన్ ఆదేశించారు. కంట్రోల్‌రూమ్ నుంచి ఎప్పటికప్పుడు మోనటరింగ్ చేయాలని సూచించారు. కలెక్టరేట్ ఆవరణలోని కంట్రోల్‌రూమ్‌ను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఇప్పటివరకు నమోదైన కేసులు, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, అమలు తదితర అంశాలపై నోడల్ అధికారులతో మాట్లాడారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయనతో పాటు డిపిఒ వెంకటేశ్వరావు, డిఐపిఆర్ఒ చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ప్రజల సహకారంతో ప్రశాంత ఎన్నికలు

ప్రజాశక్తి - టెక్కలి, శ్రీకాకుళం

ఈనెల 13న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజల సహకారం అవసరమని ఎస్‌పి జి.ఆర్ రాధిక అన్నారు. టెక్కలి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. రాజ్యాంగం కల్పించే ఓటు హక్కును ఎన్నికల్లో స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దని, వివాదాలకు దూరంగా ఉండాలన్నారు. ఎన్నికల నియమావళి పాటించాలని, 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఒకేచోట ప్రజలు గుమిగూడి ఉండకూడదని (మిగతా...2లో)

హైకోర్టు తీర్పు హర్షణీయం

వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సంక్షేమ పథకాల సొమ్ము పంపిణీకి హైకోర్టు అనుమతి ఇవ్వడం హర్షణీయమని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టు తీర్పుతో కూటమి పార్టీలకు ప్రధానంగా చంద్రబాబు అండ్ కోకు షాక్ ఇచ్చినట్లయిందని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేకూరితే చూడలేని నైజం చంద్రబాబుది అని విమర్శించారు. 2019 ఎన్నికల్లో పసుపు-కుంకుమ పథకం కింద డ్వాక్రా మహిళలకు నిధులు అందజేసినా, తాము అడ్డుకోలేదని తెలిపారు.

అభ్యర్థనకు ఆఖరి రోజు

ఒకవైపు ఓట్లను రాబట్టుకునే పనిలో ఉండగా, అధికారులు పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే ఇవిఎంలను నియోజకవర్గాలకు తరలించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సిద్ధం చేశారు. పోలింగ్ తర్వాత ఇవిఎంలు స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలింపు, ఎచ్చెర్లలోని శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ తమీమ్ అన్సారియా శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని వికలాంగులు, 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికి పరిమితమైన వారి కోసం చేపట్టిన హోం ఓటింగ్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఓటరు స్లిప్‌ల పంపిణీతో పాటు పోలింగ్‌కు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి.

ఈ రెండు రోజులే కీలకం

ఎన్నికల నోటిఫికేషన్ విడదలైనప్పటి నుంచి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు విస్తృత ప్రచారం చేశారు. ప్రచారం ఎంత చేసినా ఓటర్లలో గట్టి నమ్మకాన్ని పెంపొందించి ఓట్లు రాబట్టుకునేందుకు చివరి రెండు రోజులే కీలకం కానున్నాయి. ఈనెల 13న పోలింగ్ జరుగనుండడంతో శని, ఆదివారాలు ఒక్క నిమిషమూ వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడంలో అభ్యర్థులు తలమునకలయ్యారు. అనుచరులు, కార్యకర్తలను ఇంటింటికీ పంపుతూ బ్యాలెట్‌లో అభ్యర్థి పేరు, గుర్తు ఎక్కడ ఉంటుందో అవగాహన కల్పిస్తున్నారు. వాయిస్ రికార్డులతో ఫోన్ కాల్స్, సందేశాలు పంపిస్తున్నారు. మెజార్టీతో పాటు గెలుపునకు కీలకమైన ప్రాంతాల ఓటర్లను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.

అభ్యర్థులను గెలిపించాలి

సాకారం చేసుకునేందుకు ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జాతీయ సహాయ కార్యదర్శి బమ్మిడి గంగాధరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి కృష్ణారావు, సిపిఐ నాయకులు టి.తిరుపతిరావు, కాంగ్రెస్ నగర అధ్యక్షులు డి.గోవింద మల్లిబాబు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి.ఎల్.ఎస్ ఈశ్వరి, కాంగ్రెస్ గార మండల అధ్యక్షులు అంబటి దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా ఎన్నికల విధులు

ఏర్పాటు చేయాలని చెప్పారు. మాక్ పోల్, బ్యాలెట్ పేపర్లు సరిపోయిందీ, లేనిదీ, ఓటరు స్లిప్పుల పంపిణీ, పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలు, లైటింగ్ ఏర్పాట్లు, స్ట్రాంగ్‌రూమ్ వద్ద ఏర్పాట్లు, వాహనాలపై ఫ్లెక్సీ ఏర్పాట్లు, డిస్పాచ్ సెంటర్ల వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సెక్టార్ వారీగా బస్సులు పెట్టుకోవాలని సూచించారు. వెబ్ కాస్టింగ్ ఎన్ని ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు, వాహనాలు ఎన్ని ఉన్నదీ ఆర్ఒలను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ ఉన్నదీ, లేనిదీ అడగ్గా అన్ని పోలింగ్

మొదటి పేజీ తరువాయి

కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు ఆర్ఒలు వివరించారు. జిపిఎస్ వాహనాలు ఎన్ని ఏర్పాటు చేశారని, ఇవిఎంలు, సూక్ష్మ పరిశీలకులు తదితర వాటిపై సమీక్షించారు. రేండమైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, నోడల్ అధికారులు జయప్రకాష్, వాసుదేవరావు, బి.శాంతిశ్రీ, సుధ తదితరులు పాల్గొన్నారు.

ఓటును వినియోగించుకోవాలి

అసోసియేషన్ అధ్యక్షులు శిల్లా సతీష్ కుమార్, కార్యదర్శి వంశీకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊడి సంతోష్ ఆధ్వర్యాన నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, ఎల్‌డిఎం సూర్యకిరణ్, మెప్మా పీడీ కిరణ్, ఎన్‌వైకె కోఆర్డినేటర్ ఉజ్వల్, బిసి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, స్వీప్ స్వచ్ఛంద సంస్థ కొమ్ము రమణమూర్తి, ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలు

సూచించారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని చెప్పారు. వంద మీటర్ల పరిధిలో ఓటర్లు మినహా వేరే వ్యక్తులు ఉండకూడదని స్పష్టం చేశారు. ఓటు వేసిన అనంతరం బయట ప్రదేశాలు తిరగరాదన్నారు. వివాదాలకు పాల్పడితే చర్యలు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డిఎస్‌పి డి.బాలచంద్రారెడ్డి, ట్రైనీ డిఎస్‌పి సిహెచ్.రాజా, సిఐ పైడయ్య ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమన్వయంతో విధులు నిర్వహించాలి

శ్రీకాకుళం : సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనున్న మాజీ సైనికోద్యోగులు, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పోలింగ్ రోజున నిర్వర్తించాల్సిన విధి విధానాలు, పాటించాల్సిన నిబంధనలపై జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఎస్‌పి రాధిక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల భద్రతా సిబ్బందితో సమన్వయంతో విధులు నిర్వర్తించాలని దిశానిర్దేశం చేశారు. కాన్ఫరెన్స్‌లో ఎఎస్‌పి జి.ప్రేమకాజల్, జిల్లాలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎన్‌సిసి కమాండెంట్స్, కో-ఆర్డినేటర్స్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, మాజీ సైనికోద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **GOUTHU SIREESHA**

Name of political party: **TELUGU DESAM PARTY**

Name of Election: **GENERAL ELECTIONS HOP/APLA – 2024**

Name of Constituency: **02 - PALASA ASSEMBLY CONSTITUENCY**

I, **GOUTHU SIREESHA** : (name of candidate), a candidate for the Above mentioned Election, declare for public information the following details about my criminal antecedents:

Sl.No	Pending Criminal Cases			
(a)	FIR No. with name and address of Police Station concerned	Cr.No 294/2022 Kasibugga Police station	Cr.No 139/2021 Vajrapukothur police station	Cr.No 04/2022 CID CCPS, CID Head Quarters, Mangalagiri
(b)	Case No. with Name of the Court	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
(c)	Section(s) of Concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section...of IPC, etc.).	Under Sections 447,352,506 read with 34 IPC	Under Sections 323,34,341,506 -IPC	464,465,466,469,471,474,500,505(1) IPC , 66 © IT Act-2000 and sec 7 of the state emblem of India (Prohibition of improper use) Act -2005, Sec-3 of Emblems and Names(Prevention of Imprper Use) Act-1950
(d)	Brief description of offence	Allegation of Visiting a place unauthorizedly in Nemalikonda palasa afrea in kasibugga Muncipality ...under nvestigation	Agitation on titli compensa-tion.., violation of law and order Pending Trial	Face Book Forward and misuse of AP Govt Emblem
(e)	Whether charges have been framed (mention YES or NO)	NO	NO	NOT APPLICABLE
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
(g)	Whether any Appeal/ Application for revi-sion has been filed against the proceed-ings (Mention YES or NO)	NO	NO	NO

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

GOUTHU SIREESHA
TELUGU DESAM PARTY CONTESTING CANDIDATE,
NO.02, PALASA ASSEMBLY CONSTITUENCY

ఆర్‌టిసి డ్రైవింగ్ స్కూల్ శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఆర్‌టిసి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న డ్రైవింగ్ శిక్షణా తరగతుల్లో చేరేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కోసం లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ (ఫోర్ వీలర్) కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ డ్రైవింగ్ స్కూల్లో 15 బ్యాచ్‌లు శిక్షణ తీసుకున్నట్లు తెలిపారు. 16వ బ్యాచ్‌లో కేవలం 16 మందికి మాత్రమే శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణా తరగతుల్లో మెకానికల్ వర్క్, యోగా, వ్యక్తిత్వ వికాసం, ప్రథమ చికిత్స, ట్రాఫిక్ రోడ్ల కోసం తరగతులు ఉంటాయని తెలిపారు. ట్రైనింగ్ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్‌తో పాటు లైసెన్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9963091999, 7382923293 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ప్రచారం చేస్తున్న కృష్ణదాస్

చంద్రబాబు హామీలు బూటకం

ప్రజాశక్తి- సారవకోట

14 ఏళ్లు పాలించిన చంద్రబాబు నాయుడు హామీలు బూటకమని, అవి ప్రజలు ఎవరూ నమ్మరని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని కుమ్మరిగుంట పంచాయతీలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ అంటూ అమలు కాని హామీలు గుప్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, వరుదు దేవీప్రసాద్, చిన్నాల లక్ష్మీనారాయణ నాయుడు, యాళ్ల శ్యామసుందర్, పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, వైస్ ఎంపిపిలు పాల్గొన్నారు.

కండువా వేస్తున్న ఎమ్మెల్యే అశోక్

టిడిపిలోకి మాజీ కౌన్సిలర్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పోలింగ్ తేదీ దగ్గర పడుతున్నా ఇంకా టిడిపిలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో 23 వార్డు మాజీ కౌన్సిలర్ పార్వతీశం, ధోనీరాజు తమ అనుచర వర్గంతో శుక్రవారం టిడిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొండా శంకరరెడ్డి, నందిక జాని ఆధ్వర్యాన టిడిపిలో చేరడంతో బలం రెట్టింపు అవుతుందని అన్నారు. వీరితో పాటు అదే వార్డులోని శివ, వంశి, ధనుంజయ, తిరుపతి పట్నాయక్, రాజు ఆచారి, శ్రీను, సంతోష్, అనిల్. శేఖర్, రాజేష్ పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

కోటబొమ్మాళి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు సిఎం జగన్ అందించారని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు తెలిపారు. మండలంలోని శ్రీజగన్నాథపురం పంచాయతీలో శుక్రవారం ఎన్నికల ప్రచా రం నిర్వహి ంచారు. ఇంటింటికీ వెళ్లి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో కూడిన పోస్ట ర్లను అందజేశారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

యువత ఓటింగ్‌లో పాల్గొనాలి

విజేతలతో కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

యువత అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 'అందరూ ఎందుకు ఓటింగ్‌లో పాల్గొనాలి' అంశంపై వీడియో, పోస్టర్ రూపకల్పనకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వీడియో తయారీలో ప్రథమ బహుమతి రణస్థలం మండలానికి చెందిన రమణారావుకు రూ.ఐదు వేలు, బూర్జ మండలం పాలవలసకు చెందిన జల్లు విశ్వేశ్వరరావు, శ్రీకాకుళం మండలం పి.రోహిత్‌కు ద్వితీయ బహుమతి రూ.మూడు వేలు చొప్పున, సనపల రిషి, దామోదర సురేష్, జక్కుల పద్మశ్రీకి రూ.రెండు వేలు చొప్పున తృతీయ బహుమతి, మెమోంటో, సర్టిఫికెట్లు అందజేశారు. పోస్టర్ రూపకల్పనలో ప్రథమ బహుమతి బల్లెడ లక్ష్మీసహనకు రూ.మూడు వేలు, రేగులపాటి పునీత్‌కు ద్వితీయ బహుమతి రూ.రెండు వేలు, కావలి కవిత, కొత్తకోట హాసినికి రూ.వెయ్యి చొప్పున తృతీయ బహుమతి అందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, హౌసింగ్ పీడీ గణపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

ప్రజాశక్తి- కవిటి

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ కె.రాము కోరారు. మండలంలోని వరకలో శుక్రవారం సెంట్రల్ టీమ్‌తో పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అదే సమయంలో వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని కోరారు.

గ్రామాల్లో పోలీస్ కవాతు

మెళియాపుట్టి : వచ్చే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలోని నేలబొంతు, గొడ్డ, పెద్దపద్మాపురం గ్రామాల్లో ఎస్‌ఐ టి.రాజేష్ ఆధ్వర్యాన పోలీసు కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ సాయి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. యువత భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని రాజకీయ వివాదాలకు దూరంగా ఉండాలన్నారు.

కవిటి : కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు కుట్ర

మాట్లాడుతున్న శ్రీకాంత్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, గడచిన ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదలకు రూ.కోట్ల ధనం వెచ్చించారని తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు చంద్రబాబు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. నగరంలోని ప్రైవేట్ హోటల్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఐదేళ్లుగా అందిస్తున్న పథకాలు అమలు చేయకూడదంటూ పేదలకు నష్టం చేసే కుట్ర చేశారని, న్యాయస్థానం ఈ కుట్రను అడ్డుకోవడం వలన పేదలకు మేలు చేకూరిందన్నారు. ప్రజలు జగన్ పాలనను ఆదరిస్తుంటే ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై విషపు ప్రచారం చేస్తు న్నారన్నారు. ప్రజలు ఆయన మాటలను విశ్వసించరని, ఈ ఎన్నికల్లో విజయం తథ్యమన్నారు. సమావేశంలో కళింగ కార్పోరేషన్ చైర్మన్ దుంపల రామారావు, డిపిదేవ్, అందవరపు సూరిబాబు, హైమవతి తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్టు ప్రతుల దహనం

ప్రజాశక్తి- పలాస

ప్రభుత్వం రైతుల భూములను కాజేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్టు తీసుకొచ్చిందని నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి, రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. ఈ మేరకు పలాసలో జిఒ ప్రతులను శుక్రవారం రాత్రి దహనం చేశారు. జిఒ 512 జిఒతో లాండ్ టైట్లింగ్ చట్టం గతేడాది అక్టోబరు 31 నుంచే అమలులోకి తీసుకొచ్చిందని అన్నారు. ఎపి ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి చైర్‌పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ గతేడాది డిసెంబరు 29న ఉత్తుర్వులిందని పేర్కొన్నారు. ఈ భూభక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటూ నాటకాలాడుతుందని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రమూ చట్టం చేయకముందే ఇక్కడే చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బడ్డ నాగరాజు, గాలి కృష్ణారావు, మల్లా శ్రీనివాసరావు, కొవ్వూరు సురేష్, పట్ట మల్లేష్, గురుటి సూర్యనారాయణ, ఇప్పిలి చాణిక్య పాల్గొన్నారు.

ప్రతులను దహనం చేస్తున్న టిడిపి నాయకులు

హైకోర్టు తీర్పు అభినందనీయం

ప్రజాశక్తి- పోలాకి

సంక్షేమ పథకాల సొమ్ము పంపిణీకి హైకోర్టు అనుమతి ఇవ్వడం అభినందనీయమని వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు ధర్మాన పద్మప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టు తీర్పుతో కూటమి పార్టీలకు చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఫిర్యాదుతో చేయూత, ఆసరా, విద్యాదీవెన, ఇబిసి నేస్తం, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లాంటి నిధులు పంపిణీ జరగకుండా ఇసి తీసుకున్న నిర్ణయంపై లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించారని అన్నారు.

మంటలను అదుపు చేస్తున్న స్థానికులు

జీడి తోట దగ్ధం

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం యామాలపేటలో శుక్రవారం విద్యుత్ వైర్ల షార్ట్‌సర్క్యూట్ కారణంగా రెండు ఎకరాల జీడి తోట దగ్ధమైంది. బాధితులు తెలిపిన వివరాలు మేరకు... గ్రామానికి చెందిన రైతు గద్దాయి ఆనందరావు జీడి తోట పైనుంచి వెళ్తున్న హైటెన్షన్ వైర్లు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. ఆ నిప్పులు జీడి తోటల్లో పడి మంటలు చెలరేగాయి. దీంతో సమీపంలో ఉన్న కుద్ది హేమారావు, సాహుకారి యమున, రౌతు దుర్గాప్రసాద్, మరదలై దానయ్య, సాహుకారి ప్రసాద్‌లకు చెందిన జీడి తోటలు ఒక్కసారిగా అంటుకున్నాయి. అదే సమయంలో ప్రచారానికి వెళ్తున్న జై భారత్ నేషనల్ పార్టీ టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు ప్రమాదాన్ని గమనించి టెక్కలి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. పక్కనే ఉన్న మోటార్ పంపులో నీటిని తోడి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న బాధిత రైతులు పంట నష్టాన్ని చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీడి పంట చేతికొచ్చే సమయంలో ప్రమాదం జరగడంతో తీవ్రనష్టం వాటిల్లిందని రైతులు లబోదిబోమంటున్నారు. రెండు ఎకరాలు విస్తీర్ణంలో అగ్నిప్రమాదం జరిగిందని, ప్రభుత్వ నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

క్షతగాత్రునికి అండ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని శిలగాంకు చెందిన క్షతగాత్రుడు కాల్ల తాతయ్యకు అబ్దుల్ కలాం ఫౌండేషన్ అండగా నిలిచింది. నిర్మాణ పనుల్లో భాగంగా టైల్స్ బండి నుంచి టైల్స్ బయటకు తీస్తుండగా తాతయ్య తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో తాతయ్యని విశాఖలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. దీంతో రెక్కాడితే గానీ డొక్కాడని తాతయ్య కుటుంబం దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఫౌండేషన్ సంస్థ సభ్యులు శుక్రవారం గ్రామానికి చేరుకుని తక్షణ సహాయంగా అతని కుటుంబ సభ్యులకు రూ.15 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం: మండలంలోని ధర్మపురంలో గతేడాది డిసెంబరు 16న ఐదు నెలల క్రితం ఉప్పాడ సోమేష్ పోలాండ్ దేశంలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ధర్మపురం, తులసిగాం, ఇన్నేసుపేట, పూర్ణటకం గ్రామాలకు చెందిన తోటి విద్యార్థులు రూ.70 వేలు సమకూర్చారు. ఊర్లో ఉన్న బాధిత తోటి విద్యార్థులతో కలిసి బాధిత కుటుంబానికి శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పిట్ట కుమార్, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, రవి, మోహన్, నూకరాజు, కూర్మారావు, కుబేరు, శ్రీనివాసప్త్ర, ఢిల్లేష్, కృష్ణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న తోటి విద్యార్థులు

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

త్రినాథ్‌బాబును గెలిపించాలి

ప్రజాశక్తి- పలాస

వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్లుగా వంశధార నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, మంత్రి సీదిరి అప్పలరాజు వంశధార నీరు ఎందుకు అందించలేకపోయారని సిపిఎం నాయకులు ఎన్.గణపతి ప్రశ్నించారు. పలాస మండలం కంబిరిగాం, కేదారిపురం, ఈదురాపల్లి, గంగువాడ, అంతరకుడ్డ, వజ్రపుకొత్తూరు మండలంలో పెద్దబాడాం, నగరంపల్లి, గల్లీ, బెండి తదితర గ్రామాల్లో ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబును గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహించాయన్నారు. ఎక్కడ చూసినా అసంపూర్తిగా పనులు, బాగు చేయని రిజర్వాయర్లతో రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ పూర్తి చేస్తామని చెప్పి తట్టెడు మట్టి కూడా వేయలేదన్నారు. గిరిజన గ్రామాల్లో కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు. రానున్న ఎన్నికల్లో పలాస ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబు, పార్లమెంట్ అభ్యర్థి పేరాడ పరమేశ్వరరావు హస్తం గుర్తుపై ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యం.ధర్మారావు, కె.కేశవరావు, పి.దేవేంద్ర, ఎ.కృష్ణారావు, సిహెచ్.రమణ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న త్రినాథ్‌బాబు

రైతాంగం తరుపున పోరాడుతా

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

సాగునీటి కోసం రైతాంగం తరుపున పోరాటం చేస్తానని ఇండియా కూటమి అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబు అన్నారు. మండలంలోని నారాయణపురం, గోపాలపురం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అడిగిన సాగునీటి కోసం ఆయన మాట్లాడారు. తనను గెలిపిస్తే ప్రజలు, రైతాంగం తరుపున పోరాడి సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని బలపరచి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు, కొర్ల రామారావు చౌదరి, బద్రి సీతమ్మ యాదవ్, ఉప్పాడ రాజారావు, గొర్లె తులసీరావు, పైల రాజారావు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్

టిడిపిదే విజయం

ప్రజాశక్తి- కవిటి

'మీ అందరి ఆదరాభిమానాలే తనకు శ్రీరామ రక్షని, మీ ఆదరణతో టిడిపి విజయం తథ్యమని' ఎమ్మెల్యే అశోక్ అన్నారు. మండలంలోని గొర్లెపాడు, కపాసుకుద్ది గ్రామాల్లో జనసేన నాయకుడు దాసరి రాజు, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిర్మలారెడ్డితో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వివరించి సైకిల్ గుర్తుపై ఓటేయాలని కోరారు. గత పదేళ్లుగా నియోజకవర్గ ప్రజలతో మమేకమై ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి ఇంట్లో ఓ బిడ్డగా అండగా ఉన్నట్టు తెలిపారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎప్పటికీ టిడిపి కంచుకోటేనని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా కంచుకోట బద్దలవదని అన్నారు. నియోజకవర్గ ప్రజలే తన బలమని, రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సార్వత్రిక సంగ్రామం

విజేతలెవరో!

- హోరాహోరీ ప్రచారం
- నేటితో ముగింపు

అచ్చెన్నాయుడు

దువ్వాడ శ్రీనివాస్

కిల్లి కృపారాణి

ప్రజాశక్తి- టెక్కలి

సార్వత్రిక ఎన్నికలు ప్రచారం శనివారంతో ముగిస్తుంది. ఇప్పటి వరకు ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు తమ ప్రచారాలను పదునెక్కించారు. టెక్కలి నియోజకవర్గంలో ఏడుగురు అభ్యర్థులు పోటీలు ఉన్నారు. అందులో ఇండియా ఫోరం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కిల్లి కృపారాణి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌లు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. ఇండియా ఫోరం మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ టెక్కలి నియోజకవర్గ అభ్యర్థిని కిల్లి కృపారాణి కేంద్ర మంత్రి హోదా ఉన్న సమయంలో తనకున్న పరిచయస్తులను కలుసుకున్నారు. వైసిపిలో తనకు జరిగిన అన్యాయాన్ని వివరించుకుంటూ... తన పాత పరిచయాలనే ప్రచారాస్త్రారులుగా వినియోగించుకున్నారు. ఈ మేరకు వైసిపిలోని ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని కలుస్తూ ఈ ఎన్నికల్లో తనని ఆదరించాలని కోరారు. ఇండియా ఫోరం మద్దతు నివ్వడంతో సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు ప్రచారాన్ని తమదైనశైలిలో చేపట్టారు. ఓటర్లను కలిసి వారి అభిప్రాయాల్ని తెలుసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వల్ల ఏవిధంగా నష్టపోయామో? అన్నది వివరిస్తూ... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటెయ్యాలని తమదైనశైలిలో ప్రచారం చేసుకున్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు సొంత ప్రాంతం టెక్కలి కావడంతో ఆయన తన పరిచయాలను వినియోగించుకుంటూ ప్రచారాన్ని చేపట్టారు. శ్రీకాకుళం నగరంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ చిరు వ్యాపారులను, ఉపాధి హామీ కూలీలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమాన్ని వివరించుకుంటూ వెళ్లారు. ఇదేకాక, విద్యావేత్తగా, ఉద్యమనేతగా, ఉపాధ్యాయునిగా తనకున్న పాత పరిచయాలను కలుపుకుంటూ ప్రచారాన్ని చేపట్టారు.

టిడికి ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు మాత్రం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి తాను చేసిన అభివృద్ధి, పార్టీ వల్ల అభివృద్ధి ఏమిటో వివరిస్తూ ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు పేరుతో ముద్రించిన పోస్టర్లను తమ్ముళ్లు ముందుగానే ప్రచారం చేశారు. తాజాగా ప్రత్యర్థి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అత్తవారు గ్రామం లింగాలవలసలో అచ్చెన్న చేపట్టిన ప్రచారం టిడిపిలో ఊపునిచ్చింది. అచ్చెనాయుడు కూడా తన ఓటింగ్ శాతాన్ని పెంచుకునేందుకు గాను చేపడుతున్న ప్రచారం ఆసక్తిదాయకంగా మారుతుంది. బహిరంగ సభలు, సమావేశాలు ఇవేమీ కాకుండా ఇంటింటా ప్రచారాన్ని చేపడుతూ అచ్చెన్న ముందుకు వెళ్లారు. జనసేన పార్టీ మద్దతు నివ్వడంతో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కూరాకుల యాదవ్‌లతో పాటు జనసేన పార్టీ సైనికులూ టిడిపి అభ్యర్థి తరుపున ప్రచారం చేశారు. అయితే జనసేన పార్టీ గుర్తు అయిన గాజుగ్లాస్ స్వతంత్ర అభ్యర్థి అయిన అట్టాడ రాజేష్‌కి కేటాయించడంతో ఓటర్లు తికమకలు పడకుండా ఉండేందుకు ఓటర్లను చైతన్యపరిచారు.

వైసిపి అభ్యర్థిగా పోటీచేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రిగా అమలుజేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. అయితే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గతంలో ప్రచారం చేశారు. ఇప్పుడు దువ్వాడకు ప్రచారం సులభతరమవుతుందనే చెప్పాలి. వైసిపిలోని ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా పట్టణంలోనే ప్రచారం చేపట్టి సిఎం జగన్ అందించిన సంక్షేమ పథకాల పోస్టర్లను అందించారు. టెక్కలి ఎంపిపిగా అట్ల సరోజనమ్మ, జడ్‌పిటిసిగా దువ్వాడ వాణిలు వైసిపి పార్టీకి చెందిన వారు అయినా... వారు ప్రచారానికి దూరంగా ఉండిపోయారు.

జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు యువకుడు కావడంతో యువతని ఆకర్షిస్తూ... రాజకీయాలు ప్రక్షాళన చేసేందుకే జై భారత్ నేషనల్ పార్టీ ఆవిర్భావమని, పార్టీ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ ఆశయాలను వివరిస్తూ... ప్రచారం చేపట్టారు. బిఎస్‌పి అభ్యర్థిగా పోటీ చేసిన చింతాడ శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు బోకర నారాయణరావులు సంయుక్తంగా చేపట్టిన ప్రచారంలో భాగంగా దళితుల సంక్షేమాన్ని వైసిపి నిర్వీర్యం చేసిందని, వైసిపి హయాంలోనే దళితులకు రక్షణ లేకుండాపోయిందని, ఎస్‌టి, ఎస్‌టి చట్టం నిర్వీర్యం కావడానికి గల కారణాలను వివరించారు. ఈ హోరాహోరీ ప్రచారంలో విజేతలెవరనేది వచ్చే నెల 4న తేలనుంది.

సాగునీరందించేందుకు కృషి

ప్రజాశక్తి- మందస

మందస మండలంలోని రిజర్వాయర్లు ఆధునికీకరణ పనులు చేపట్టి ప్రతి సెంటుకూ సాగునీరు అందిస్తామని టిడిపి పలాస ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. మందస మండలం పొత్తంగి, సిరిపురం, సిద్ధిగాం తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మందస మండలం నల్లబొడ్డులూరు కొండను మింగేశారే తప్ప రిజర్వాయర్లకు మరమ్మతులు చేపట్టి పంట భూములకు సాగునీరు అందిస్తామని ఆలోచన మంత్రి సీదిరి అప్పలరాజుకు లేదన్నారు. కొండలు, గుట్టలు, వాగులు, వంకలు సైతం ఆక్రమించడంతో కొండల్లో నివాసం ఉంటున్న ఎలుగులు గ్రామాల్లోకి వస్తున్నాయన్నారు. ఎలుగుల దాడిలో ప్రజలు ప్రాణాలు పోతున్నా వాటిపై మంత్రి దృష్టి సారించడం లేదన్నారు. పలాస నియోజకవర్గంలో మంత్రి అప్పలరాజు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలంటూ ప్రశ్నించారు. తన తండ్రి గౌతు శివాజీ ఎంతో అభివృద్ధి చేశారని, తనకు ఒక్క అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీనిచ్చారు. మందస ప్రాంతంలో ఆక్రమించన భూములను తిరిగి తీసుకురావడంతో పాటు ఎలుగులు దాడులు చేయకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జీడి, కొబ్బరి పంటలకు బోర్డులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో డిఫెన్స్ అకాడమీ సిల్క్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలాస : ప్రచారం చేస్తున్న గౌతు శిరీష

టిడిపితోనే ఉపాధి అవకాశాలు

వజ్రపుకొత్తూరు: టిడిపి అధికారంలోకి వస్తేనే యువతకు, కూలీలకు ఉపాధి అవకాశాలు సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. మండలంలోని పెద్దమురహరిపురం, కొత్తపేట, సైనూరు, అనంతగిరి, రిట్టపాడు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో రైతులకు భూములకు రక్షణ లేకుండా పోతుందని ఆరోపించారు. అనంతరం టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఒక్క అవకాశం తనకు కలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గోరకల వసంతస్వామి, కలిశెట్టి గోపాల్, పుచ్చ ఈశ్వరరావు, దున్న షణ్ముఖరావు, చింత నారాయణ, అఖిల్, గోవింద పాపారావు, కర్నే రమణ, ఎంపిటిసి వసంతరావు, రాఘు, యోగేశ్వరరావు, మరడ దుర్యోధన పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలో రట్టిని, వసుంధర, నడశంద్ర, మెళియాపుట్టి, పెద్దపద్మాపురం, దుర్భలాపురం పంచాయతీల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గడిచిన 58 నెలల్లో ప్రజలకు చేకూరిన సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందించిన విషయాన్ని గమనించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థించారు. మరోసారి అవకాశం ఇవ్వాలని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు, మండల పార్టీ కన్వీనర్ పల్లి యోగి, పిఎసిఎస్ అధ్యక్షులు యు.బాలరాజు, పెద్దింటి శ్రీనివాసరావు, గణేష్ ప్రధాన్, పెద్దింటి చంద్రరావు, ఎస్.గౌరీష్, ము.హంసమ్మ, రుషి, తారక్, శ్యామల, ఎస్.అప్పలనాయుడు, సంతోష్, ఎస్.సుభాష్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న రెడ్డి శాంతి

పట్టం ఎవరికో?

- ఒక వైపు ప్రలోభాలు... మరోవైపు ప్రగతి
- మీ ఓటే మీ వాణి
- అది ప్రభావం చూపాలి
- ఆలోచించి అడుగులు వేస్తే భవిత బంగారం

మంచినీరు లభించని చోట మద్యం ఏరులై పారుతోంది. మనం ఏ సమాజంలో ఉన్నట్లో ఆలోచన చేసుకోవాలి. బతకాలంటే తాగునీరు కావాలి. పది మందిని బతికించాలంటే పంటకు నీరు కావాలి. మద్యం నీళ్లు కొంతసేపు మత్తునిస్తాయి. అదే రక్షిత జలం మనల్ని ఆరోగ్యంగా నడిపిస్తుంది. పైరుకు కొత్త ఊపిరిలొదిలేలా చేస్తుంది. మంచి నాయకుడు సమాజానికి మేలు చేస్తాడు. అవినీతి పరుడైన నాయకుడిని ఎన్నుకుంటే సమాజాన్ని కలుషితం చేస్తాడు.

ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికలు 50 ఏళ్ల భవిష్యత్తును నిర్దేశిస్తాయి. పోలింగ్ రోజు కేవలం ఐదు నిమిషాలు ఆలోచించి ఓటేస్తే ఆ ఓటుతో 1825 రోజుల పాటు ప్రత్యక్ష సేవ పొందే అవకాశం ఉంటుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో జరిగిన ఎన్నికల్లో ప్రజలతో సత్సంబంధాలు.. పేదల పక్షాన పోరాటం... నిరాడంబరత.. సామాజిక సేవా దృక్పథం. దేశభక్తి అభ్యర్థులకు ప్రధాన అర్హతలుగా ఉండేవి. పోటీలో ఉన్న మంచివారిలో ఒకరిని ఎంపిక చేసుకునేవారు. నేడు కాలం మారింది. రాజకీయ వారసులొచ్చారు. తమ ఆస్తులను కాపాడుకోవడం కోసం, కొత్తగా సంపాదించేందుకు రాజకీయాల్లోకి వస్తున్నారు. ప్రజా సేవ ముసుగులో రాజకీయ వ్యాపారం చేస్తున్నారు.

రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు ఉంటే దాదాపు 112 చోట్లా ఓటర్లపై నగదు ప్రలోభాలు ఉంటాయని రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తించింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలు ఉండటంతో ఈ పరిస్థితి ఇక్కడా ఎక్కువే ఉండనున్నాయి. పోలింగ్ రోజున తమ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలంటూ రూ.2 వేలుతో ప్రలోభాలకు గురి చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. అభ్యర్థుల ఖర్చు కొన్ని నియోజకవర్గాల్లో రూ.20 నుంచి రూ.40 కోట్లకు చేరవచ్చని అంచనా. అరాచకాలు, అవినీతికి పాల్పడి సంపాదించే మొత్తంతో ఓట్లు కొనే నాయకులు గెలిచాక ప్రజా సేవ ఎంతవరకు చేస్తారో ఓటర్లు ఆలోచించుకోవాలి.

నోట్ల కట్టలు కుమ్మరించి

ఓటర్లు అందరూ ఒక్కటే కాదు.. కులాలు, మతాలు, తరగతుల వారీగా అభ్యర్థులు వారిని చూస్తున్నారు. ఆయా తరగతుల ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు కానుకలు ఇస్తున్నారు. చీర, చాకెట్, ఎలక్ట్రానిక్ పరికరాలు, క్రికెట్, వాలీబాల్ కిట్లు అందిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో కానుకలకు సగటున రూ.కోటి నుంచి రూ.3 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఓటరుకు రూ.2వేల నుంచి రూ.5 వేలలోపు విలువైన వస్తువులు అందించేందుకు కొన్ని చోట్ల టోకెన్లు అందిస్తున్నారు.

సంపదపైనే దృష్టి

ఓటుకు నోట్ల కట్టలు కుమ్మరించి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టరు. వారికి సంపాదనపైనే దృష్టంతా ఉంటుంది. దీంతో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు అపరిష్కృతంగా ఉండడంతో పాటు కొత్త ఇబ్బందులు పుట్టుకొస్తాయి. ఇష్టానుసారంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలపై నియంత్రణ లేదు. విద్య, వైద్యం ప్రైవేటు పరం చేశారు. ఇప్పటికే చెత్తపై పన్ను వేశారు. రేపు తాగునీటికీ మీటర్లు పెట్టి, నీటిని లీటర్లలో కొనుక్కునే పరిస్థితిని తేనున్నారు. పేదలు ఇంకా పేదలుగానే మిగులుతున్నారు.. సంపన్నులు అక్రమ మార్గాల్లో మరింత ధనవంతులు అవుతున్నారు.

నాయకులు ఎలా ఉన్నారు

ప్రజాప్రతినిధికి దార్శనికత ఉండాలి. నేటితరమే కాదు.. రేపటి తరానికి మేలు చేసేందుకు ఏం చేయాలనే అవగాహన ఉండాలి. అదిలేని చోట అన్నీ ఇబ్బందులే ఉంటాయి. విజన్‌లేని వారు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనా అభివృద్ధిలో భాగస్వాములు కాలేరు. ఇసుక, మద్యం, భూ దందాలతో ఉన్న ఆస్తులను రెట్టింపు చేసుకుంటారు తప్ప, ప్రజలకు చేసేదేమీ ఉండదు. అటువంటి వారికి ఓటు వేస్తే మరింత నష్టపోతాం. అడ్డదారుల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు రౌడీ రాజ్యాన్ని ప్రోత్సహిస్తారు. ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుంచి వచ్చేవారు ఉన్న ఆస్తులను కాపాడుకోవడం, వీలైతే ఆస్తులను రెట్టింపు చేసుకోవడం కోసమే చూస్తున్నారు. ప్రజల సమస్యలపై కనీసం స్పందించుకోవడం లేదు.

ప్రశ్నించే హక్కు

ఓటుకు నోటు తీసుకుంటే ప్రశ్నించేతత్వం కోల్పోతాం. రేపు మీ వీధిలో, మీ ప్రాంతానికి సంబంధించిన సమస్యలపై నేతలను ప్రశ్నించాలంటే వెనకాడాల్సి వస్తుంది. ఒక వేళ ప్రశ్నించినా మీరు డబ్బులు తీసుకుని ఓటు వేశారు.. నేను ఉచితంగా సర్వీసు చేయాలా! అని నేతలు ప్రశ్నించక మానరు. అందుకే అవినీతి రహిత సమాజం నిర్మాణానికి మనం తోడ్పాటు కావాలంటే.. ముందు ఆ మార్పును మన నుంచే మొదలుకావాలి.

కదిలించే నాయకుడు కావాలి



ఏ సమస్య ఉన్నా నేనున్నానంటూ అండగా ఉండే నాయకుడెవరో గుర్తించాలి. అలాంటి నాయకుడిని ఎన్నుకుంటే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. టీవీల్లో, బహిరంగ సభల్లో కాదు.. కనీసం రోజుమారి రోజు ప్రజలకు కనిపించే ప్రజాప్రతినిధులు కావాలి. మద్యం, డబ్బు, కులం, మతం.. ఇవి ప్రామాణికంగా తీసుకుని గెలిచే వారికి దార్శనికత ఉండదు. అదే దార్శనికత ఉన్న ప్రజాప్రతినిధి అయితే దానికి తగ్గట్టుగానే అభివృద్ధి జరుగుతుంది. ఐదు, పదేళ్లకు ఏం చేయగలమో దానిపై ప్రజాప్రతినిధికి స్పష్టమైన అవగాహన ఉండాలి. అది లేకుండా రాబిన్‌హుడ్ పాత్ర తరహాలో దోచుకున్న దాంట్లో కొంత అభాగ్యులకు పంచి, తాను మంచివాడినని ప్రచారం చేసుకునేవారు పెరుగుతారు. వ్యవస్థల్ని నాశనం చేసేవారు కాకుండా, వాటిని దార్శనికతతో నిలబెట్టే అభ్యర్థులు సమాజానికి కావాలి.

మన వాణి వినిపించేవారు కావాలి

అసెంబ్లీ, పార్లమెంట్‌లో ప్రజా సమస్యలను వినిపించే నాయకులు కావాలి. పేదరికం, నిరుద్యోగం, అన్నదాతల ఆత్మహత్యలు, ఆకలి చావులు దేశం, రాష్ట్రంలో మరింత పెరిగిపోయాయి. వీటిపై మాట్లాడే నాయకులు కావాలి. వాటిని నివారించే ప్రభుత్వాలు ఏర్పాటు కావాలి. మంచికి, చెడుకు జరుగుతున్న యుద్ధంలో మనం ఎటువైపను ఓటు వేసి నిలబడుతున్నామో చూసుకోవాలి.

అవినీతిపరులకు పదవులు కట్టబెడితే వారు మరింత ధనవంతులు కావడం తప్ప, ప్రజలకు ఒరిగిందేమీ లేదు. అదే ఓ మంచి నాయకుడిని ఎన్నుకుని పంపిస్తే.. రేపటి భవితకు చక్కని దారినిచ్చిన వారిమి అవుతాం. అప్పుడే మనం కలలు కన్న సమాజం ఆవిష్కృతం అవుతుంది. ప్రస్తుతం ఉన్నపార్టీల్లో ఏది మంచిదో ఓటురు గుర్తించి, వారికి ఓటు వేయడం ఉత్తమం. ఆ దిశగా ఓటర్లు చైతన్యవంతమైననాడే మంచి సమాజం ఏర్పాటుకు దోహదపడినవారిమి అవుతాం.

వెంకటాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

మీ బిడ్డగా ఆశీర్వదించాలి

ప్రజాశక్తి- లావేరు

ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను మీ బిడ్డగా భావించి ఆశీర్వదించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురంలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరుసగా మూడవసారి సిఎం జగన్మోహన్ రెడ్డి తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి గౌరవించారని, ఆయన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సిఎం జగన్‌తోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, ప్రజలంతా నమ్మకంతో ఎన్నికల కోసం చూస్తున్నారన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పే దగాకోరు కూటమి పార్టీలను, వారి మాటలను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి ఎం. సీతంనాయుడు, బూరాడ చిన్నారావు, సర్పంచ్ బొంతు అరుణ, ఎల్లంనాయుడు, మీసాల శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లేశ్వరరావు

కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమం

లావేరు: కాంగ్రెస్ పార్టీ పాలనలో కరువు కాటకాలు మాయమై ప్రజలు సుభిక్షంగా ఉండేవారని, మళ్లీ ఆ రోజులు రావాలంటే కాంగ్రెస్ పాలన తీసుకురావాలని ఎచ్చెర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కరిమజ్జి మల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటాపురం, పోతయ్యవలస, జి.సిగడాం మండలాల్లో ఓటర్లను కలిసి ఓట్లు అర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేకహోదా సాధ్యమన్నారు. హస్తం గుర్తుపై ఓట్లువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలి

లావేరు: రాష్ట్రాన్ని జలగలా పట్టి పీడిస్తున్న వైసిపి అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలని ఎచ్చెర్ల మాజీ ఎఎంసి ఛైర్మన్ ఇనపకుర్తి తోటయ్యదొర అన్నారు. మండల కేంద్రం, లావేరు పంచాయతీ లావేటిపాలెం, కేశవరాయపురం, జిజి వలస గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుకు ఓట్లువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గురిజా శ్రీనివాసరావు, సురేష్, అల్లాడ రమణ, గోవిందరావు, అప్పన్న, రామారావు, పైడిరాజు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం చేస్తున్న తోటయ్యదొర తదితరులు

డిఎస్‌సిపైనే చంద్రబాబు మొదటి సంతకం

పొందూరు : ర్యాలీలో అభివాదం చేస్తున్న రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

టిడిపి అధికారంలోకి రాగానే మెగా డిఎస్‌సిపైనే చంద్రబాబునాయుడు మొదటి సంతకం పెడతారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం పురపాలక సంఘంలోని ఐదు, ఒకటవ వార్డు పరిధిలోని అక్కివలస, పంతులుపేట, పార్వతీశం పేట, జగ్గుశాస్త్రుల పేటలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకం, దౌర్జన్యం, అవినీతి పరమావధిగా సిఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిందన్నారు. పరిశ్రమలు, ఉద్యోగాలు లేక యువత పక్క రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారన్నారు. రానున్న ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పేడాడ సూరపు నాయుడు, పైడి మురళీమోహన్, తంగి గురయ్య, శంకర్, సంపదరావు మురళి తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: మండల కేంద్రంలో టిడిపి నాయకులు చేపట్టిన ర్యాలీలో ఆమదాలవలస టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ పాల్గొన్నారు. అంబేద్కర్ కూడలి నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ వీధులగుండా సాగింది. పట్టణంలో ప్రతి వీధినుంచి టిడిపి కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ రామ్మోహన్, పట్టణ అధ్యక్షులు ఎ.చినరంగ, రాము, శంకర భాస్కర్, చిన్నం నాయుడు, బాడాన గిరి, హారిక, ఎ.వాణి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మురళి, కె.శ్రీను, బి.దాము, శ్రీరంగ నాయకులు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : రోడ్ షోలో పాల్గొన్న రవికుమార్

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈశ్వర్ ఆర్ట్స్ అండ్ డిజిటల్స్, ఆరోహి కళాక్షేత్రం సంయుక్తంగా ఓటుపై అవగాహన కల్పిస్తూ బాల బాలికలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు డ్రాయింగ్ టీచర్ చోడవరం ఈశ్వరరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. శాంతినికేతన్ జూనియర్ కళాశాల డైరెక్టర్ సురంగి మోహన రావు, రిటైర్డు డిఇఒ బలివాడ మల్లేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు, ఉప గ్రంథాలయ అధికారి వి.శంకరరావులు విజేతలకు బహుమతులు అందజేశారు. గడచిన రెండు రోజులుగా ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. మూడు విభాగాల్లో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి డి.ఇందు, రెండవ బహుమతి యస్.విద్యశ్రీ, మూడో బహుమతి ఎస్.సుమిత్ర, వ్యాసరచన పోటీల్లో హారిక చంద్ర, రెండో బహుమతి విద్య ఝాన్సీ, డ్రాయింగ్ పోటీల్లో హేమంత్, ప్రేమ్ కుమార్, అభి, తల్లిదండ్రులు చంద్ర శేఖరరావు, లీలారాణి, ధనలక్ష్మి, రేవతి, నారాయణరావు పాల్గొన్నారు.

గీసిన బొమ్మలను చూపిస్తున్న విద్యార్థులు

అభివృద్ధి చేశా.. ఆదరించండి

ప్రజాశక్తి- బూర్జ

ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాను, సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరించాలని ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అభ్యర్థించారు. శుక్రవారం మండలంలోని అన్నంపేట, తిమడాం, అయ్యవారిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అమలు చేసిన ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతిఒక్కరికి అందజేశామన్నారు. అంతే కాకుండా నియోజకవర్గంలోనూ బూర్జ మండలంలోని జలజీవన్ మిషన్ పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణ సందర్భంగా పనులు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. బిజెపి, టిడిపి, జనసేన పార్టీల వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. బాబు వస్తే జాబులు పోతాయన్నారు. కుల, మతాలకు తావు లేకుండా అర్హులకు సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో దుష్ట పార్టీలన్నీ ఏకమయ్యాయని, కేవలం రాజకీయ స్వలాభం కోసం లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఓటర్లు ప్రతిఒక్కరు గమనించి విజ్ఞత కలిగి అభివృద్ధి చేసే నాయకుడికి ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు గ్రామంలో తమ్మినేని సీతారాంకు ఘన స్వాగతం లభించింది. ఆయనతో పాటు రాష్ట్ర టిట్కో డైరెక్టర్ల కె.గోవిందరావు, వైస్ ఎంపిపిలు సూర్యారావు, కృష్ణంనాయుడు, గుమ్మడి రాంబాబు, ఎంపిటిసిలు సర్పంచ్‌లు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

'సూపర్ సిక్స్'పై ప్రచారం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నియోజకవర్గం పరిధిలో సప్తపురాలుగా పిలవబడే పలు గ్రామాల్లో శుక్రవారం తెలుగు మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సతీమణి స్వాతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకుల ఆధ్వర్యాన నిర్వహించిన ప్రజాగళం, బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆమదాలవలస నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తమ్మినేని సీతారాం, శ్రీకాకుళం నియోజక వర్గం నుంచి మంత్రి ధర్మాన ప్రసాదరావులు ఉన్నా ఈ గ్రామాల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఆమదాలవలస-శ్రీకాకుళం రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తున్నామని నమ్మబలికి ఐదేళ్ల గడుస్తున్నా ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్, ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడులను గెలిపించాలని ఆమె కోరారు.

ప్రచారం చేస్తున్న గొండు స్వాతి తదితరులు

కులం పేరుతో గ్రామాల్లో చిచ్చు పెట్టొద్దు

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

కులం పేరుతో గ్రామాల్లో చిచ్చుపెట్టొద్దని, కాపు సామాజిక తరగతి అంటే అందరితో కలిసిమెలిసి సంతోషంగా ఉంటామని, అటువంటిది రాజకీయంగా లబ్ధి పొందేందుకు కులం పేరుని వాడుతున్నారని టిడిపి సీనియర్ నాయకులు పిసిని జగన్నాథం నాయుడు అన్నారు. శుక్రవారం కోస్టలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలతో కక్షసాధింపుల చర్యలు చేయిస్తున్న ఇటీవల లేనిపోని తప్పుడు ఆరోపణలు చేయిస్తున్న స్థానిక ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్‌తో తనకు ప్రాణహాని ఉందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతోమందిపై అట్రాసిటీ కేసులు పెట్టించిన ఘనత ఎమ్మెల్యేదన్నారు. దేరాసాం, మరువాడ, వల్లభరావుపేట, చిల్లపేటరాజాం, బంటుపల్లి తదితర గ్రామాల్లో కాపు నాయకులపై కులదూషణ కేసులు ఎవరు పెట్టారో, తన అభివృద్ధికి అన్నివిధాలా ఎమ్మెల్యే కిరణ్ కుమార్ అడ్డుపడుతూ అధికారులతో కేసులు పెట్టించిన సంగతి ప్రజలకు తెలుసన్నారు. మాజీ జెడ్‌పిటిసి గొర్లె లక్ష్మణరావు మాట్లాడుతూ కులం కన్నా గుణం ముఖ్యమని, కాపు సామాజిక తరగతి బలంతోనే నడుకుదిటి ఈశ్వరరావు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారన్నారు. ఎస్ఇఆర్‌కు వచ్చిన ఆదరణ తట్టుకోలేక లేనిపోని ఆరోపణలు చేస్తు న్నారన్నారు. తెలగ సామాజిక తరగతి మధ్యలో ఉండి సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి పదవులు అలంకరించిన గొర్లె విజయ్ కుమార్ కులం పేరు తెరమీదకు ఇప్పుడు తేవటం హాస్యాస్పదంగా ఉందని మాజీ ఎంపిటిసి పైడి అప్పడుదొర అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు దన్నాన వంశీ, పిసిని అసిరినాయుడు, టిడిపి నాయకులు రమణ, గురాన రామారావు, పిసిని లక్ష్మణరావు, చిన్న, కె.సత్యమప్పుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జగన్నాథం నాయుడు

ప్రచారం చేస్తున్న చక్రవర్తిరెడ్డి

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ అభ్యర్థి మాసుపత్రీ చక్రవర్తిరెడ్డి అన్నారు. మండలంలోని ఇన్నీసుపేట, బలరాంపురం, కమలాయిపుట్టుగ, తులసిగాం, ధర్మపురం, పూర్ణాటకం, నీలాపుపుట్టుగ, కేశుపురం, సన్యాసిపుట్టుగ గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగా, నియోజకవర్గంలో గతం నుంచి ఉన్న కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయ ఓట్లపై చక్రవర్తిరెడ్డి దృష్టి సారించారు. మారుమూల గ్రామాల్లో సాదాసీదాగా ప్రచారం చేస్తూ... కాంగ్రెస్స్ పార్టీ హస్తం గుర్తుకి ఓటు వేయాలని చేస్తున్న ప్రచారం స్పందన వస్తుంది. ఈ ప్రాంతాల్లో ఇందిరా కాంగ్రెస్ పార్టీ అంటే చాలామందికి సుపరిచితం. దీంతో ఒరియా భాష మాట్లాడే గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం, కొయ్య పాపారావు, వాసు, ప్రసాద్, హేమసుందర్ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న నవీన్ కుమార్ సోనీ

అభ్యర్థుల ఖర్చులు పరిశీలన

ప్రజాశక్తి- పలాస

పలాస తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులను ఎన్నికల ఆర్థిక లావాదేవీల రాష్ట్ర పరిశీలకులు నవీన్ కుమార్ సోనీ శుక్రవారం పరిశీలించారు. నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పది మంది అభ్యర్థులు ఎన్నికల్లో ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయికీ లెక్కలు చూపించారు. కొంత మంది అభ్యర్థులు నగదు ఖర్చు చేయగా, మరి కొంత మంది అభ్యర్థుల బ్యాంకు ఖాతాల నుంచి ఆన్‌లైన్ లావాదేవీలు చేసినట్లు లెక్కలు చూపించారు. నగదు ఖర్చు చేసిన అభ్యర్థులు ప్రత్యేక ఫారంలో లెక్కలు చూపించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.ఎస్.వి.ఎస్.నాయుడు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కృష్ణారావు

బిఎస్‌పి అభ్యర్థి ప్రచారం

కొత్తూరు : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పాతపట్నం బిఎస్‌పి అభ్యర్థి బొడ్డేపల్లి కృష్ణారావు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తూరు, సిరుసువాడ, కలిగాం, పారాపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈయనతో పాటు బిఎస్‌పి కార్యకర్తలు ఉన్నారు.

నిలిచిన నీటి సరఫరా

టెక్కలి : టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలోని అక్కపువీధి, తెలుగుబ్రాహ్మణవీధి, తెలుకల వీధి, కంద్ర వీధుల్లో రెండు రోజుల నుంచి కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజానీకం తాగునీటి కోసం నానాయాతనలు పడుతున్నారు. నీటి సరఫరా చేసే పైపులు మరమ్మతులకు గురికావడంతో వాటిని పునరుద్ధరించే క్రమంలో తాగునీటి సరఫరా నిలిపివేశామని పంచాయతీ అధికారులు చెబుతున్నారు. పై ప్రాంతాల్లో సుమారు 20 వరకు కుళాయి పాయింట్లు ఉన్నాయి. సుమారు 200 కుటుంబాలు వీటి ఆధారపడి ఉన్నాయి. కుళాయిల ద్వారా నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే మండు వేసవి కాలం కావడంతో తాగునీటి బావులు, బోరింగ్‌లు ఎండిపోయాయి. దీంతో నీటి కోసం పలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. బిందెడు తాగునీటి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. అయినా అక్కడి బావుల్లో నీరు లభ్యం కావడం లేదు. కాగా, వేసవి సమయంలో కుళాయిలు మరమ్మతులకు గురైనా వాటిని పునరుద్ధరించడంలో జరుగుతున్న జాప్యంతో ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి తక్షణమే కుళాయిల ద్వారా నీటి సరఫరా చేయాలని కోరుతున్నారు.

'ఎంజిఆర్' ప్రచారం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

పేదల కోసం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు అన్నారు. మండలంలోని మర్రిపాడు-సి, పడ్డ, ఇళయపురం, పెద్దలక్ష్మీపురం, గంగరాజపురం పంచాయతీల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి కంటే టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో వంద రెట్లు మెరుగైందని అన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ రామ్మోహన్ నాయుడును గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు సలాన మోహనరావు, బి.లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షులు బూర్ల లలితకుమారి, మాజీ వైస్ ఎంపిపి బి.దినకర్, టిడిపి మండల అధ్యక్షులు భాస్కర్‌గౌడ, టిడిపి మండల మాజీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న గోవిందరావు

కొత్తూరు : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు పాతపట్నం అమ్మవారి ఆలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి, అక్కడి నుంచి కర్లెమ్మ, మహాసింగి, పారాపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అగతముడి భైరాగినాయుడు, లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, మాతల గాంధీ, దాసునాయుడు, జి.కమలకర్, కొయిలాపు సంజీవరావు, తాతబాబు, కె.శ్రీనివాసరావు, వి.పోలినాయుడు, ఎ.అరుణ్‌కుమార్, ఎస్.కోటేశ్వరరావు, ఎల్.రవి, దశరథ తదితరులు పాల్గొన్నారు.

గౌతు శిరీష గెలుపునకు కృషి

టిడిపిలో చేరిన వారితో వెంకన్న చౌదరి

ప్రజాశక్తి- పలాస

టిడిపి పలాస ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష గెలుపునకు కృషి చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం వెంకన్న చౌదరి సమక్షంలో మున్సిపాలిటీ 20 వార్డు నుంచి ఇరువై మంది మహిళలు టిడిపిలో చేరారు. వారికి వెంకన్న చౌదరి పార్టీ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో తాగునీరు అందక ప్రజలు అల్లాడుతురన్నారని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు శిరీష కృషి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో పలాస ఎఎంసి మాజీ అధ్యక్షుడు మల్లా శ్రీనివాసరావు, 20వ వార్డు ఇన్‌ఛార్జి కెల్లి ఆనంద్, బొంపల్లి అప్పారావు, పిట్ట రవి, మార్పు శ్యామ్, మార్పు కాళీ, ధర్మాపు గణపతి, ఆస్పనా కుమార్ పాల్గొన్నారు.

సజావుగా ఎన్నికలకు సహకరించాలి

ప్రజాశక్తి- పలాస

ఎన్నికలకు సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని కాశీబుగ్గ సిఐ ఎన్.విజయానంద్ కోరారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ప్రతిఒక్కరూ కాశీబుగ్గ పోలీసులకు సహకరించాలని అన్నారు. మండలంలోని ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, ఎటువంటి అల్లర్లు జరగకుండా వాటిపై ప్రత్యేక నిఘా ఉందని చెప్పారు. మండలంలో 144 సెక్షన్ అమలులో ఉందని అన్నారు. ఎన్నికల నియమ నిబంధన లు ప్రతిఒక్కరూ పాటించాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ప్రత్యేకంగా యువకులు అల్లర్లకు పోయి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. గ్రామాల్లో గాని, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో కానీ ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు, మద్యం వంటివి పంపిణీ చేస్తున్నట్లు జరిగితే కాశీబుగ్గ పోలీసులకు తగు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. కార్యక్రమంలో కాశీబుగ్గ ఎస్ఐ పి.పారినాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ విజయానంద్

ప్రచారం చేస్తున్న శ్రీదేవి

వైసిపితోనే గిరిజన గ్రామాల అభివృద్ధి

పలాస : వైసిపి హయాంలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాయని పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి అన్నారు. మండలంలోని కొటారింగ్, తాళభద్ర, పొత్రియ, సవరగోవిందపురం తదితర గిరిజన గ్రామాల్లో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త అప్పలరాజు పలాస నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, మరో అవకాశం ఇస్తే గిరిజన గ్రామాలను మరెంతా అభివృద్ధి చేస్తారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సీదిరి అప్పలరాజు, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ మాధవరావు, దువ్వాడ రవికుమార్, సర్పంచ్ కొర్ల సంతోష్, పైల తిరుమలరావు, బి.మాధవరావు, మామిడి వీర్రాజు, జగ్గారావు, పేరాడ లక్ష్మణరావు, తెప్పల గణపతి పాల్గొన్నారు.

'పద్మావతి' విద్యార్థి ప్రతిభ

సాయికుమార్

నరసన్నపేట : పుట్టపర్తిలోని సత్యసాయి యూనివర్సిటీలో బియస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సుకు స్థానిక పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థి వంజరాపు సాయికుమార్ ఎంపికయ్యాడని కళాశాల డైరెక్టర్ సిహెచ్.దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాత, మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేసే ఈ యూనివర్సిటీలో విద్యార్థులకు ఉచిత చదువు, భోజన, వసతి, వైద్య సదుపాయాలు కల్పిస్తారని అన్నారు.

మద్దతు ప్రకటించిన సంఘ నాయకులు

అగ్నికుల క్షత్రియులకు ప్రాధాన్యమివ్వాలి

ప్రజాశక్తి- సోంపేట

వచ్చే మండలస్థాయి ఎన్నికల్లో అగ్నికుల క్షత్రియులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, రామకృష్ణ ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు రెయ్యి కోదండ కృష్ణ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మద్దతు ప్రకటించారు. అలాగే అగ్నికుల క్షత్రియల సమస్యలను పరిష్కరించాలని విన్నతించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి తప్పక ప్రాధాన్యత కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాళ్ల రాజేశ్వరరావు, సూర్యనారాయణ, ప్రసాద్, లోకేష్, రామారావు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలోని కురుడు పంచాయతీలోని పరిధిలో టిడిపి నాయకులు నాళ్ల ఆదినారాయణ ఆధ్వర్యాన శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎరయ్యపేట, చౌదరికొత్తూరు, కురుడు, కురుడు కాలనీ, బావాజీపేట, వీర రాఘవపురం, పొన్నానపేట, రామయ్యపేట, పాకివలస గ్రామాల్లో ఈ ర్యాలీని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. బిసిలకు 50 ఏళ్లకే పింఛను, వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు పింఛను ఇస్తామని అన్నారు. కార్యక్రమంలో టి.నర్సింగరావు, గంగు సుదర్శనరావు, బోర నాగభూషణరావు, చింత సింహాచలం, బోర అప్పారావు, మెండ వీరాస్వామి పాల్గొన్నారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని తహశీల్దార్ ఎం.సురేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల రోజు పాటించాల్సిన ఎన్నికల నియమ నిబంధనలు అధికారులకు వివరించారు. పోలింగ్ కేంద్రాలు వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ తిరుమలరావు, ఎలక్షన్ డిటి గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ సురేష్

ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేష్

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రశాంత ఎన్నికలకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎస్ఐ కె.వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని వంజంగిలో ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల వేళ అనవసర తగాదాలకు వెళ్లి ఇబ్బందులు పడొద్దని ఎస్ఐ వెంకటేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి గ్రామంలో ప్రజలందరూ సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా యువత రాజకీయ పార్టీల తరపున అనవసర వివాదాలకు దిగి కేసుల్లో ఇరుక్కుని తమ ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జ్ఞాపికను స్వీకరిస్తున్న హనీష్ చబ్రా

అరసవల్లి సందర్శన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విజయనగరం జిల్లాలో ఎన్నికల పరిశీలకులుగా విధులు నిర్వహిస్తున్న హనీష్ చబ్రా శుక్రవారం అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. అలాగే ఎన్ఎస్‌టిఎల్ మాజీ డైరెక్టర్ డాక్టర్. ఒఆర్.నందగోపాలన్ కుటుంబ సమేతంగా అరసవల్లి సందర్శించారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ స్వాగతించారు. ఆలయంలో స్వామివారి సేవల్లో పాల్గొన్న అనంతరం అనివేటి మండపంలో వారికి శేష వస్త్రాలు కప్పి జ్ఞాపికలను ఆలయ అధికారులు అందజేశారు.

పీపుల్స్ మేనిఫెస్టో ఆవిష్కరణ

టెక్కలి : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన ముద్రించిన పీపుల్స్ మేనిఫెస్టోను జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రజల మేనిఫెస్టోను అమలు చేయాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాలన్నారు. దీనిపై పాలకులు ప్రత్యేక శ్రద్ధకనబరిచాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కురమాన దాలయ్య, పాలవలస ధర్మారావు, ప్రధాన కార్యదర్శి తమ్మినేని వైకుంఠరావు, డాక్టర్ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు మూల తాతయ్య, రట్టి ఆదినారాయణ, ఆడిటర్ శ్రీనివాసరావు, చలపాకుల నారాయణరావు, బి.హరి, సురేష్, నందా సత్యమూర్తి పాల్గొన్నారు.

మేనిఫెస్టోను ఆవిష్కరిస్తున్న కామేశ్వరరావు

స్టేట్ హోం సందర్శన

రికార్డులను పరిశీలిస్తున్న సన్యాసినాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి శ్రీశక్తి సదన్, స్టేట్ హోంలు దోహద పడతాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసి నాయుడు అన్నారు. శుక్రవారం ఐసిపిఎస్ అధికారి కె.వి.రమణతో కలిసి ఆయన సదన్, స్టేట్‌హోంలను సంద ర్శించారు. అక్కడ మహిళల సంరక్షణ, అందిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న శిక్షణను ఆయన పరిశీలించారు. సౌకర్యాలలో ఎటువంటి లోపాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా మేనేజర్ పార్వతిని ఆదేశించారు. అలాగే అంపోలులోని జిల్లా కారాగారాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జునైద్ అహ్మద్ మౌలానా సూచనతో ఆయన సందర్శించారు. కారాగారంలో ఖైదీలకు అందుతున్న వసతులను వ్యక్తిగతంగా పర్యవేక్షించి ఖైదీలకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. ఖైదీల్లో ఎవరికైనా న్యాయవాదిని పెట్టుకొనే ఆర్థిక స్తోమత లేకపోతే లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా ఖైదీల కేసులు ఉచితంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చేయిస్తుందని తెలిపారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.వి.రమణ, జైలర్లు ఉదయ భాస్కర్, దివాకర్ నాయుడు, ముద్దాయిలు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పడం ఖాయం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్

ప్రచారం చేస్తున్న గొండు శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఐదేళ్ల వైసిపి అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ పేర్కొన్నారు. నగర పరిధిలోని 38వ డివిజన్‌లో ఇన్‌ఛార్జిలు కొమర కమల, బుర్రా ప్రసాద్ ఆధ్వర్యాన ప్రజాగళం, బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను, ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాయకులకంటే ప్రజలే ఎన్నికల కోసం ఆత్రుతగా వున్నారని, వైసిపి పాలనతో విసిగిపోయి కూటమికి పట్టం కట్టేందుకు ఎదురు చూస్తు న్నారన్నారు. మంత్రి ధర్మాన నగరాభివృద్ధికి ఏంచేశారని ప్రశ్నించారు. కనీసం గడచిన ఐదేళ్లుగా మరమ్మతులకు కూడా నిధులు తీసుకురాలేక పోయారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు చాలక పేదల భూములు దోచుకోడానికే భూరక్ష చట్టం తెచ్చారన్నారు. ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడుతో పాటు తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కోరాడ సర్వేశ్వరరావు, టిడిపి నాయకులు బుర్రా సత్తిబాబు, తంగుడు చంద్రరావు, మైలపల్లి నర్సింహమూర్తి, మైలపల్లి రాజు, కేశవ రాంబాబు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లతో విద్యార్థులు, పరిశ్రమ ప్రతినిధులు

విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేత

రణస్థలం : మండలంలోని వరిసాం పంచాయతీ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. ఎంఎస్‌సి చదివిన విద్యార్థులకు 'ఫార్మా సిటీకాల్ క్వాలిటీ కంట్రోల్ అనలైటికల్ టెక్నిక్స్' పై ఆరునెలల శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కాలం ముగిసిన సందర్భంగా 10వ బ్యాచ్ 30 మంది విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లును కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్పొరేట్ హెచ్ఆర్ డిపార్ట్మెంట్ యు.ఎన్.బి.రాజు, వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ మదన్ కుమార్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జనరల్ మేనేజర్ హెచ్ఆర్ ఎడ్మిన్ డిపార్ట్‌మెంట్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల శిక్షణలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో, అధునాతన యంత్రాలతో ఫార్మా అండ్ కెమికల్స్‌కు అవసరమైన శిక్షణ ఇవ్వడమైందన్నారు. ఈ ఆరు నెలల శిక్షణ కార్యక్రమం వలన వివిధ ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు పొంద డానికి అవకాశం ఉందన్నారు. అపిటోరియాఫార్మా, అరోబిందో ఫార్మా ఫౌండేషన్ పరిశ్రమ ప్రతినిధులు, ఉద్యోగులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాకర్స్ ట్రాక్ ఏర్పాటు చేయాలి

వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎంపీ దంపతులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సంపూర్ణ ఆరోగ్యానికి నడక, వ్యాయామం ఎంతో మేలు చేస్తాయని జిల్లా కేంద్రంలో వాకింగ్ ట్రాక్ లేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు వాకర్స్ ఎంపీ రామ్మోహన్ నాయుడికి విన్నవించారు. శుక్రవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎంపీ రామ్మోహన్ నాయుడు భార్య శ్రీశ్రావ్య వాకర్స్‌తో ఎన్నికల ప్రచారం చేపట్టారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను అందించే శ్రీకాకుళం జిల్లా కోడి రామ్మూర్తి స్టేడియం పనులు నత్తనడకన సాగుతున్నాయని, ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టేడియం పనులు పూర్తి చేస్తామని హామీఇచ్చారు. పాత్రునివలసలో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఖేల్ ఇండియా పథకం ద్వారా నిధులు తీసుకొస్తానని హామీఇచ్చారు. క్రీడారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, దీంతో రాష్ట్రంలో క్రీడలకు మహర్దశ రానుందన్నారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు ఎస్.జోగినాయుడు, పి.జి.గుప్తా, బి.దేవీప్రసాద్, గుడ్ల జగ్గారావు, గోలీ ఉమా మహేశ్వరరావు, సంతోష్, నల్లబాటి కృష్ణమూర్తి, పొట్నూరు నాగేశ్వరరావు, బరాటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్రంలో గడచిన ఐదేళ్లలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందని, ప్రస్తుత ఎన్నికల్లో ఆయనకే తిరిగి పట్టం కట్టాలని వైసిపి నాయకులు ధర్మాన రామ్ మనోహర్ నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం గార మండలం అంపోలు, లింగాలవలస గ్రామాల్లో ఆయన పర్యటించి ఉపాధి కూలీలతో పని ప్రదేశంలో మాట్లాడారు. అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా పైకి తేవాలన్న సిఎం జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అండగా నిలవాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి రెవిన్యూమంత్రి ధర్మాన వలనే సాధ్యమైందని, ప్రతి కుటుంబం ఇప్పుడు ఆనందంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామ్‌మనోహర్ నాయుడు

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

మొక్కలు నాటుతున్న హరిత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు

రణస్థలం: పర్యావరణ పరిరక్షణకు అందరూ ఒక్కటై ఉద్యమంలా మొక్కలు నాటాలని హరిత సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థ కన్వీనర్ ఆర్.హరిబాబు అన్నారు. శుక్రవారం రణస్థలం మండలం కోష్టలో శ్రీరాధా గోవింద మందిరం ఆవరణలో హరిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉద్యాన మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విచక్షణా రహితంగా చెట్లు నరికివేయడం, మొక్కలు నాటి సంరక్షించాలన్న అవగాహన కొరవడడంతో భూతాపం సుమారు 46 డిగ్రీల వరకూ పెరిగి, మానవులతో సహా మిగిలిన జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూతాపం వలన ఋతువులు గతితప్పి, భూగర్భజలాలు అడుగంటి, భవిష్యత్ తరం నీటితో పాటు గాలిని, చెట్టు నీడను కూడా కొనుక్కోవాల్సిన భయంకరమైన పరిస్థితులు దాపురిస్తాయన్నారు. సంస్థ కార్యదర్శి తవిటినాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతగా వ్యవహరించి, మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయ ఆవరణలు, పాఠశాలలు, దేవాలయ ప్రాంగణాలు ఎక్కడైనా మొక్కలు నాటాలన్న సంకల్పం ఉన్న ఎవరైనా తమ సంస్థ కార్యాలయం నెంబర్ 8885328194ను సంప్రదించి పర్యావరణ పరి రక్షణలో భాగస్వాములు కావచ్చని ఆకాంక్షించారు. కార్యక్రమం లో హరిత కార్యకర్తలు పాలూరి శ్రీనివాస్, లెక్కల మనోహర్, రాధా గోవింద మందిర సిబ్బంది, సేవకులు శ్రీను పాల్గొన్నారు.